నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | శనివారం 25 నవంబర్ 2023 www.ntnews.com

## దటీజ్ తెలంగాణ

తెలంగాణలో దేవాలయాల ఉద్ధరణ, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు ఆర్థిక సాయం. కోట్లాది రూపాయలతో యాదాద్రి ఆలయాన్ని సర్వాంగసుందరంగా పునరుద్ధరించారు.

సంక్షేమం



ఆర్థిక సమస్యలతో చితికిపోయే పేదలను ఆదుకోవడంలో తెలంగాణ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందున్నది. ఈ నేపథ్యంలోనే.. వయోవృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ వయోపరిమితిని 65 ఏండ్ల నుంచి 57 ఏండ్లకు కుదించింది. ఈ నిర్ణయంతో దాదాపు 10లక్షల మందికి లబ్ధి చేకూరింది.

ఆసరా.. వయస్సు తగ్గింపు

ప్రారంభం 2022



# వీ ఆర్ 'పవర్'ఫుల్!

ప్రత్యేక తెలంగాణ వచ్చింది.. విద్యుత్తు వెలుగులు తెచ్చింది. కేవలం ఆరంటే ఆరు నెలల్లోనే గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు 24 గంటల నిరంతర, నాణ్యమైన విద్యుత్తును అందించి దేశమే ఆశ్చర్యపోయేలా చేశారు సీఎం కేసీఆర్. రాష్ట్రం ఏర్పడే నాటికి గ్రామాల్లో 12-16 గంటలు, మండల కేంద్రాల్లో 8-12 గంటలు, జిల్లా కేంద్రాల్లో 6-10 గంటలు, రాష్ట్ర రాజధానిలో 4-6 గంటలపాటు విద్యుత్తు కోతలుండేవి. ఇక పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్ హాలిడేలు. వ్యవసాయానికి 3 గంటల విద్యుత్తు ఇస్తే అదో విశేషమే. ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. దేశంలో నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే.


పదేండ్లలో తలసరి విద్యుత్తు వినియోగంలో మార్పు ఇది

2014
1,196 యూనిట్లు

2023
2,166 యూనిట్లు

పెరుగుదల 81.1%

**విశేషం:** దేశంలో తలసరి విద్యుత్తు వినియోగం 1,255 యూనిట్లు, తెలంగాణలో ఇది 2,166 యూనిట్లు. 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే. ఆఫ్రికాలోని రువాండా పౌరుడు వినియోగిస్తున్న తలసరి విద్యుత్తుతో పోలిస్తే, తెలంగాణ వ్యక్తి తలసరి విద్యుత్తు వినియోగం 877 శాతం ఎక్కువ.




మన ఊరికి అద్దం లాంటి రోడ్లు వచ్చినయి..
అయితే ఏంటీ? ముసలోళ్లం మాకేం ఒరిగింది?
ఆసరా పెన్షన్ రూ.2 వేలు వస్తున్నయి.

మన పల్లె జలకళను సంతరించుకున్నది..
అయితే, గృహిణినైన నాకేం లాభం జరిగింది?
ఇంటికే నల్లా నీరు వస్తున్నది.

గ్రామాల్లోనూ 24 గంటల కరెంటు వస్తున్నది..
సరే, సర్లే.. రైతునైన నాకేం ప్రయోజనం?
ఎవుసానికి ఉచిత కరెంటు ఇస్తున్నరు..

ఎకరానికి రూ.10 వేల రైతుబంధు వస్తున్నది.
హరితహారంతో పల్లె పచ్చగా మారింది..

అయితే, అనాథలైన మాకేం జరిగింది?
రైతుబీమా రూ. 5 లక్షలు వచ్చినయి.
ఊరి చివరన వైకుంఠధామాలు వచ్చినయి..

సర్లే, గూడు లేని మాకేం జరిగింది?
డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చింది.
ఇదీ నిన్నటి వరకు...



# కేసీఆర్ భరోసా.. లక్షన్నర

**హ్యాట్రిక్ తర్వాత..**

- నెలకు రూ. 5 వేలు ఇచ్చి ముసలోళ్లకు కేసీఆర్ 'ఆసరా' అవుతరు..
- నెలకు రూ.3 వేలు ఇచ్చి మనింటి ఆడబిడ్డను 'సౌభాగ్యలక్ష్మి'ని చేస్తరు..
- ప్రతి ఇంటికీ సన్నబియ్యం ఇచ్చి 'అన్నపూర్ణ'గా మారుతడు..
- ఎకరానికి ఏడాదికీ రూ.16 వేలు ఇచ్చి 'రైతుబంధు'వు అయితడు..
- రూ.400 రూపాయలకే 'గ్యాస్ సిలిండర్' మీ ఇంటికొస్తది..

ఆరోగ్యశ్రీ పెంపు, జీవిత బీమా అదనం

## ఒక్కో కుటుంబానికి ఏటా అందనున్న నగదు సాయం ఇదీ

**మొత్తానికి ఏడాదికి అక్షరాలా లక్షన్నర మీ చేతికొస్తది..**

ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చాక మరోసారి ప్రతి ఇంటికీ భరోసాగా నిలువనున్నారు సీఎం కేసీఆర్. 'కేసీఆర్ భరోసా' పేరిట విడుదలైన మ్యానిఫెస్టో అమలైతే ప్రతి కుటుంబానికీ సగటున ఏటా అక్షరాలా లక్షన్నర రూపాయల ఆర్థిక సాయం నేరుగా అందనున్నది. ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, కేసీఆర్ జీవిత బీమా వంటి హామీలు వీటికి అదనం. గత మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను 90 శాతానికిపైగా అమలు చేసి, మ్యానిఫెస్టోలో పెట్టని అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేసింది. ఈ నేపథ్యంలో హ్యాట్రిక్ సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత అమలయ్యే పథకాలతో జరిగే లబ్ధిని ఒకసారి విశ్లేషిస్తే...

| పథకం | సాయం |
|---|---|
| ఆసరా | రూ.60,192 (దివ్యాంగులకు రూ.70,192) |
| సౌభాగ్యలక్ష్మి | రూ.36,000 |
| రైతుబంధు | రూ.32,000 |
| అన్నపూర్ణ | రూ.16,800 |
| గ్యాస్ సబ్సిడీ | రూ.3,600 |
| మొత్తం | రూ.1,48,592 (దివ్యాంగులు ఉంటే) రూ.1,60,592) |

- **ఆసరా పెన్షన్ పెంపు**

వృద్ధులు, చేనేత, కల్లు గీత, బీడీ కార్మికులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితరులకు అందించే ఆసరా పింఛన్‌ను క్రమంగా రూ.5,016కు పెంచుతామని కేసీఆర్ హామీ ఇచ్చారు. అంటే ఏడాదికి రూ.60,192 అందనున్నది. దివ్యాంగులుంటే అదనంగా రూ.12 వేలు అందుతాయి.

- **సౌభాగ్యలక్ష్మి**

మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3 వేల ఆర్థిక సాయం అందనున్నది. మహిళలకు ఏటా రూ.36 వేలు అందుతాయి.

- **అన్నపూర్ణ**

అన్నపూర్ణ పథకం కింద ప్రతి ఇంటికీ సన్నబియ్యం సరఫరా చేస్తారు. ప్రస్తుతం సన్న బియ్యం ధర రూ.40 నుంచి రూ.60 వరకు ఉన్నది. ఒక కుటుంబానికి నెలకు 35 కిలోల బియ్యం అవసరమవుతాయనుకున్నా.. సగటున కిలో రూ.40 లెక్కన చూస్తే నెలకు బియ్యం కోసం చేస్తున్న ఖర్చు రూ.1,400. ఈ లెక్కన సంవత్సరానికి రూ.16,800 ఆదా అవుతాయి.

- **రైతుబంధు పెంపు**


రైతుబంధు సాయాన్ని ఎకరానికి ఏడాదికీ రూ.16 వేలకు పెరుగుతుంది. ఒక కుటుంబానికి సగటున రెండు ఎకరాల పొలం ఉందనుకుంటే.. ఏటా రూ.32 వేలు అందుతుంది.

- **రూ.400కే గ్యాస్ సిలిండర్**

వంటగ్యాస్ సిలిండర్ రూ.400కే వస్తుంది. ఇప్పుడు సిలిండర్ ధర రూ.వెయ్యికి పైనే ఉన్నది. అంటే ఒక్కో సిలిండర్‌పై రూ.600 సబ్సిడీ ఇవ్వనున్నారు. ఒక కుటుంబం ఏటా ఆరు సిలిండర్లు వాడితే.. రూ.3,600 సబ్సిడీ అందుతుంది.


ఇవన్నీ గణిస్తే ప్రభుత్వం ఏటా ఒక కుటుంబానికి అందించే ఆర్థిక సాయం అక్షరాలా.. రూ.1,48,592. దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచుతామని చెప్పారు. కాబట్టి అదనంగా రూ.12 వేలు అందుతాయి. అనారోగ్యం పాలైతే రూ.15 లక్షల వరకు కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం కింద ఉచితంగా చికిత్స పొందవచ్చు. కేసీఆర్ బీమాతో ఒకవేళ అనుకోని ఘటన జరిగి కుటుంబ పెద్ద కాలం చేస్తే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుంది.

అణచివేత భరించలేక..
దోపిడీ సహించలేక..
అవమానాలు తట్టుకొని..
హేళనను ఎదిరించి..
పీడితుల పక్షాన పిడికిలెత్తినవ్..
'జై తెలంగాణ' అని గొంతెత్తినవ్..
సావు నోట్లె తల వెట్టినవ్..
స్వరాష్ట్రం సాధించినవ్..
సకల జనులకు నీడవైనవ్..
సాగిపో ఇగ.. సంక్షేమ బాటలల్ల



## నీకో వందనమమ్మ

ఒద్దు.. మీ మీటర్లొద్దమ్మ
ఒద్దు.. మీ చిల్లిగవ్వొద్దమ్మ
ఒద్దు.. మీ గారడీలొద్దమ్మ
ఒద్దు.. మీ జూటా మాటలొద్దమ్మ
గా స్వామినాథన్ సిఫారసులేవమ్మ..
అరవై లచ్చల రైతుల బత్కులు
ఆగం జేస్కోమమ్మా
ఇగ నిజం ఒప్పుకున్నందుకు
నీకో వందనమమ్మా.. ఓ నిర్మలమ్మా
మేమంతా నిమ్మలమేనమ్మా.



• సురేందర్ బండారు

# మండుటెండల్లో నిండుకుండల్లా..

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి గెలుపు నల్లేరు మీద నడకనే

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 6, టీడీపీ 4, బీఆర్‌ఎస్ 4, సీపీఐ 1, ఇండిపెండెంట్ ఒకసారి చొప్పున గెలిచాయి. బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలోనూ ఇక్కడ ఆధిక్యతను కనబరుస్తున్నది. అన్ని వర్గాల ప్రజల మేలు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయి. తాజా ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు నల్లేరు మీద నడకేనని ఆ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

స్టేషన్‌ఘన్‌పూర్ వద్ద 1.5 టీఎంసీ సామర్థ్యంతో నిర్మించిన రిజర్వాయర్





**నియోజకవర్గ** కేంద్రంలో రూ.2.65 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది. ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులకు ఇది ఎంతగానో ఉపయోగపడనున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పాలిటెక్నిక్ కళాశాలలు ఉండగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఒకటి ఉన్నది. నియోజకవర్గ కేంద్రంలో మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ, మైనారిటీ, గిరిజన సంక్షేమ గురుకులాలు, కస్తూర్బాగాంధీ, ప్రభుత్వ జూనియర్, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు మంజూరయ్యాయి. ఆయా కళాశాలల ఏర్పాటుతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారనున్నది. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం కేసీఆర్ రూ.37.50 కోట్లు మంజూరు చేశారు. ధర్మసాగర్ మండలం రాంపూర్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జనగామ జాతీయ రహదారులపై ఫ్లై ఓవర్లు నిర్మించారు.

... చిలగాని విజయకుమార్

- **డబుల్ బెడ్‌రూం ఇండ్లు**

**స్టేషన్‌ఘన్‌పూర్** మండలం.. రాఘవాపూర్‌లో 40 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు. కొత్తపల్లిలో 30 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. పల్లగుట్టలో 30 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యి, పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. సముద్రాలలో 40, పాంనూర్‌లో 40 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్నది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలానికి 150, చిల్పూర్‌కు 30, జాఫర్‌గఢ్‌కు 50, తిమ్మంపేటకు 25 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరయ్యాయి.



స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్మించిన ఫ్లై ఓవర్

- **తుది దశకు 7 రిజర్వాయర్లు**

నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న 7 రిజర్వాయర్లలో 6 పనులు పూర్తి కాగా, జాఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లులో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులు తుది దశకు చేరుకున్నాయి. నాలుగు విడుతల్లో రూ.83.24కోట్లతో మిషన్ కాకతీయ ద్వారా 504 చెరువులు, కుంటలు, మత్తళ్లు, తూములకు మరమ్మతులు చేపట్టగా, 18,110 ఎకరాలు సాగులోకి వచ్చింది. దేవాదుల కాల్వల ద్వారా వీటిలో నీటిని నింపడంతో మండువేసవిలోనూ నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి.

- **త్వరలో 5,600 ఎకరాలకు సాగునీరు**

14 కిలోమీటర్ల మెయిన్ కెనాల్, 21 కిలోమీటర్ల కాల్వ పనులు కొనసాగుతున్నాయి. ఇవి పూర్తయితే స్టేషన్‌ఘన్‌పూర్‌తో పాటు పలు మండలాల్లోని 30 కుంటలు, చెరువుల్లో నీటిని నింపడం ద్వారా 5,600 ఎకరాలకు సాగునీరు అందనున్నది. ధర్మసాగర్, చిల్పూర్ మండలాలు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రదేశాలకు సాగు నీరు అందించేందుకు మల్లన్నగండి, నష్కల్ రిజర్వాయర్లపై ఎత్తిపోతల కోసం సీఎం కేసీఆర్ రూ.104 కోట్లు మంజూరు చేశారు.

- ఫిష్‌ల్యాండ్..



హైదరాబాద్.. బేగంబజార్‌లో నిజాం కాలం నుంచి కొనసాగుతున్న ఫిష్ మార్కెట్‌ను బీఆర్‌ఎస్ సర్కారు మోడ్రన్ మార్కెట్‌గా తీర్చిదిద్దింది. అరకొర వసతులు, అపరిశుభ్రత, అస్తవ్యస్తమైన సదుపాయాలతో మత్స్యకారులు, వ్యాపారుల కష్టాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్ రూ.10 కోట్లు ఖర్చు చేసి అత్యాధునిక సౌకర్యాలతో భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. – అబిడ్స్


# బ్రాహ్మణులకు అండగా..

అర్చక, పురోహిత, వేదపండితులను ఆదుకున్నది కేసీఆరే

ఆలయాలకు ధూప దీప, నైవేద్య పథకం అమలు

ఆదాయ వనరులు లేని అర్చకులతో పాటు వేద పండితులను ఆదుకున్నది కేసీఆరేనని మల్కాజిగిరిలోని ఆనంద్‌బాగ్ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానం అర్చకుడు ముడుంబై వేంకటేశ్వరాచార్యులు అన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో రాష్ట్రంలోని ధూప దీప నైవేద్యం కోసం ఆలయాలకు నిధులిస్తున్నారని చెప్పారు. అర్చకులకు గౌరవ వేతనాన్ని కల్పించారని గుర్తు చేశారు. దైవ సేవలో ఉన్న పురోహిత కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు.

... బండారు రాజు




**తెలంగాణ** రాక ముందు సంఘంలో పేరు మర్యాదలు ఉన్నా కూడా సరైన ఆదాయ వనరులు లేక అర్చకుల పరిస్థితి కడు దయనీయంగా ఉండేది. కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులు, పాఠశాలల ఫీజులు, చివరికి వివాహం చేయాలన్నా కూడా సంబంధాలు వచ్చేవి కాదని.. అలాంటి పరిస్థితుల్లో కుటుంబాన్ని గడిపేవారమన్నారు.

### గౌరవ వేతనం రూ.10 వేలు..

స్వరాష్ట్రం సిద్ధించాక ప్రతినెలా పురోహితులకు గౌరవ వేతనంగా రూ.10 వేలు అందజేస్తూ ఆర్థిక సమస్యలను దూరం చేశారు. వారి కుటుంబాల్లోని బతుకులకు భరోసా ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మా కుటుంబాలపై ఆయనకున్న చిత్తశుద్ధికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

### భగవంతుడి స్వరూపమే..

స్వయానా కేసీఆర్ రూపంలో భగవంతుడే తమను ఆదుకుంటున్నట్లు భావిస్తున్నామని చెప్పారు. ఎప్పుడైతే మా కుటుంబాలు తృప్తిగా ఉంటాయో అప్పుడే భగవంతుడు సాక్షాత్కరించినట్లు భావించాలి. సమాజంలో అందరూ సంతోషంగా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది. పాలకులంటే కేసీఆర్ లెక్కన ఉండాలన్నారు.

## సోషల్ యాంగిల్



### సర్కారు బడులు భేష్

ప్రభుత్వ బడులకు మహర్దశ పట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో అరకొర వసతులు, శిథిల భవనాల్లో చదువులు సాగాయి. బీఆర్‌ఎస్ సర్కారు వచ్చాక ఊరు– మన బడి కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నది. భవనాలకు మరమ్మతులు చేపట్టి సరికొత్తగా తీర్చిదిద్దింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. స్కూళ్లలో చేరుతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతున్నది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు నుంచి తీసుకొచ్చి సర్కారు బడుల్లో చేర్పిస్తున్నారు. పేద, మధ్య తరగతి వారు ప్రైవేటులో ఫీజులు కట్టలేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారందరికీ ప్రభుత్వ పాఠశాలలు ఎంతో ఉపయోగంగా మారాయి.

-బ్లెస్సీ డేవిడ్, మల్లేపల్లి



### నగరానికి మణిహారం ఐటీ కారిడార్

తెలంగాణ ఏర్పాటుతో హైదరాబాద్ అభివృద్ధి ఊపందుకున్నది. 60 ఏండ్లుగా వలస పాలనలో ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్న తెలంగాణ కేవలం 10 సంవత్సరాల్లోనే ప్రపంచస్థాయి నగరాలతో పోటీ పడుతున్నది. ఇందుకు సీఎం కేసీఆర్ దూరదృష్టి ప్రణాళికలే కారణం. మహానగరానికి ఐటీ పార్కులు మణిహారంలా మెరుస్తున్నాయి. నగరంతో పాటు దేశవ్యాప్తంగా ఎంతో మంది యువత ఇక్కడ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ ప్రశాంతంగా జీవిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా కూడా హైదరాబాద్‌కు గుర్తింపు దక్కింది. పచ్చదనం పరిరక్షణలో అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో ఉన్నది. పారిశుధ్య నిర్వహణలో కేంద్ర ప్రభుత్వమే అనేక అవార్డులు అందజేసిన చరిత్ర తెలంగాణ సొంతం.

-రణం శ్రీనివాస్‌గౌడ్,